


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం 7 సెప్టెంబర్ 2025 6 పేజీలు



# గణపయ్యా సెలవయ్యా... మళ్లీ రావయ్యా





**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో ఘనంగాగ ణపతి నిమర్జనం ఉత్సవాలు ,భారీ ఎత్తున భక్తులు ప్రజలు కామారెడ్డికి నలుమూలలా నుండీ భారీగా తరలివచ్చిన జనం మధ్యన పోలీసుల భారీ బందోబస్తు తో శనివారం రోజున గణపతి నిమర్జనం ఉత్సవాలు ముగింపు జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం పోలీసు రక్షణ వ్యవస్థ ఒక్కడు బందీగా ఏర్పాట్లు చేసి అంచలంచలిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ఈ సంవత్సరం వినూత్న రీతిలో ట్రాఫిక్ ని గాని, రూట్ మ్యాప్ గాని, గణపతులనిమ నిమజ్జనంను ఎస్పి ఆదేశాల మేరకు ఏఎస్పీ చైతన్య రెడ్డి పకడ్బందీగా , పోలీస్ బందోబస్తు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా ఎక్కడికక్కడ కట్టడి చేస్తూ తగు జాగ్రత్తలు వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జనం ప్రశాంతంగా చేయడం జరిగింది.









వరదల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసి

## నివేదిక అందజేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన జరిగిన నష్టానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, అగ్రికల్చర్, హౌసింగ్, పంచాయతీ, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరదల నియంత్రణకు శాశ్వత పరిష్కారాలను చూపాలని ఆదేశించారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వరదలు సంభవిస్తే నష్టం తీవ్రత తగ్గించేలా ప్రణాళిక బద్దంగా పనులు చేపట్టాలని ఆదేశించారన్నారు. శాశ్వత పరిష్కారం కోసం లోతట్టు ప్రాంతాలు, ఈమధ్య అధిక వర్షాలతో దెబ్బతిన్న పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీలో, ఆవాసాలలో వరద తీవ్రత రావడానికి కారణం గుర్తించి ఆక్రమణలు తొలగించాలని సూచించారు. సీఎం ఆదేశించిన విధంగా జిల్లాలో వరదలతో దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించేందుకు వెంటనే చేయవలసిన పనులకు మరియు శాశ్వత పనులకు మరొకసారి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.డివిజన్ స్థాయిలలో సబ్ కలెక్టర్/ ఆర్డిఓ ల నేతృత్వంలో కమిటీని పోలీస్, ఇరిగేషన్, (మిగతా 2లో)

## ఐడీఓసీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని పలు శాఖల కార్యాలయాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ, హౌసింగ్ కార్యాలయాలను సందర్శించి, ఆ శాఖల పనితీరును సమీక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలకు సంబంధించి రూపొందించిన నివేదికలు పరిశీలించారు. బాధిత రైతులకు ప్రభుత్వపరంగా సహాయం అందేలా పక్కాగా పంట నష్టం వివరాలు పొందుపర్చాలని సూచించారు. భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా సిరికొండ, ధర్పల్లి, భీమ్గల్, ఇందల్వాయి, వేల్పూర్, వర్ని మండలాలలో పలు పంట పొలాల్లో ఇసుక మేటలు వేసిందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈజీఎస్ కూలీలచే ఈ ఇసుక మేటలు తొలగింప జేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ.ఓలు, ఏ.ఈ. ఓలు, ఇతర వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో (మిగతా 2లో)





## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు.నిజాంసాగర్ మండల లబ్ధిదారులకు 11 కళ్యాణ లక్ష్మి చెక్కులను, 25 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ,మహమ్మద్ నగర్ మండల లబ్ది దారులకు 23 కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. గత పాలకులు పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా వేల కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణ జరుపవద్దని బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరగకపోతే సిబిఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు (మిగతా 2లో)

# వరదల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసి నివేదిక అందజేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్, మండల స్థాయి అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిటీ వేస్తున్నామని ఆ కమిటీ అయా డివిజన్లలో పర్యటించి అధిక వర్షాల వలన దెబ్బతిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, రహదారులు, పంట చేలు, గృహాలు, వరద బాధిత గ్రామాలు, కాలనీలను సందర్శించి అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ముంపుకు గురవ్వడానికి మరియు ఆయా వనరులు దెబ్బతినడానికి గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో అధిక వర్షాలు వచ్చిన తీవ్ర నష్టం సంభవించకుండా శాస్త్రీయంగా సలహాలు సూచనలు అందించాలని అన్నారు. అదనంగా కల్వర్టులు, చెక్ డ్యామ్ లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కామారెడ్డి పట్టణం మరియు రాజంపేట మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువ ఉందని అదేవిధంగా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా స్టడీ చేయాలని అన్నారు. ఆక్రమణలను స్వాధీనం చేసుకోవడం, అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదా రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని అన్నారు. జిల్లా స్థాయి ఫ్లడ్ మేనేజ్మెంట్ కమిటీలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి , ఏసీ ఎల్బి, సీఈ ఇరిగేషన్ మరియు డివిజన్ స్థాయిలో లాగానే జిల్లా స్థాయిలో కూడా సంబంధిత అధికారులు కమిటీలు ఉంటారని ఏసి రెవెన్యూ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. బాధితులకు వివిధ ఎన్జీవోలు అందించే రిలీఫ్ మెటీరియల్ ఎక్కువ నష్టం వాటిని ప్రాంతాల్లో సరిగా అందేలా చూడాలని అన్నారు. ఇసుక మేటల వలన దెబ్బతిన్న పంటల వివరాలను డిఆర్డిఓ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారులు సేకరించి గ్రామ సభలో చర్చించి అందించాలని, జిల్లావ్యాప్తంగా దెబ్బతిన్న దాదాపు 1600 ఇండ్లను పరిశీలించి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం కోసం ప్రపోజల్ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఓసీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించి ఇసుక మేటలు వేసిన పంట భూముల వివరాలను ఉపాధి హామీ అధికారులకు అందిస్తే, వారు ఈజీఎస్ కూలీలచే ఇసుక మేటలు తొలగింపజేస్తారని, పరస్పర సమన్వయంతో రైతులకు ప్రయోజనం చేకూరేలా చూడాలన్నారు. ఈజీఎస్ కాంపోనెంట్ కింద అన్ని జీపీల పరిధిలో విరివిరిగా పనులు గుర్తిస్తూ, వాటిని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ సాయాగౌడ్ ను ఆదేశించారు. తద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. హౌసింగ్ శాఖను తనిఖీ చేసిన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. మంజూరీ తెలుపబడిన లబ్ధిదారులు అందరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల వివిధ దశలను అనుసరిస్తూ లబ్ధిదారులకు వెంటదివెంట బిల్లులు వారి ఖాతాలలో జమ అయ్యేలా చూడాలన్నారు.. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.గోవిందు, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈ.ఈ నివర్తి తదితరులు ఉన్నారు.

**- నగర పాలక సంస్థ కార్యాలయం సందర్శన**

కాగా, నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. కార్పోరేషన్ లోని వివిధ విభాగాల పనితీరు గురించి కమిషనర్ దిలీప్ కుమార్ తో సమీక్షించారు. నగర పాలక సంస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.



## ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రలు

**సూర్య రెంజల్**

వినాయక శరన్న నవరాత్రుల్లో భాగంగా మండలంలోని ఆయా గ్రామాలలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శనివారం వినాయక శరన్నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గంగమ్మ ఒడికి లంబోదరుడిన తరలించేందుకై శోభయాత్రలను శోభయామనంగా తయారుచేసి రథాలలో శోభయాత్రను కొనసాగిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు చప్పుళ్ళు, డీజేల శబ్దాల మధ్య నృత్య ప్రదర్శనలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతీ, యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య వేల్పూర్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇందిరా క్రాంతి పతం అధికారులు తెలియజేశారు. మహిళా సంఘాలలోని సభ్యురాలుగా ఉండి వారి కుటుంబ యజమాని భర్త జనవరి 1వ తేదీ 2022 నుండి ఆగస్టు 25 వ తేదీ 2025 లోపల మరణించినట్లయితే ఈ పథకానికి అర్హులని తెలిపారు. వారికి 20 వేల నుండి 40,000 వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి దరఖాస్తుకు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరణ ధ్రువీకరణ పత్రము, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ ,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, రేషన్ కార్డు తీసుకుని సంబంధిత ఇందిరా కాంతి పథకం కార్యాలయంలో అందించినట్లయితే వారికి డబ్బులను అందజేయడానికి అవకాశం ఉంటుంది అన్నారు. ఈ పథకాన్ని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.





## గంగమ్మ ఒడిలోకి చేరిన లంబోదరుడు

**- నిమజ్జన వేడుకలను పరిశీలించిన కలెక్టర్**

**సూర్య- నవీపేట్**

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా 11 రోజుల పాటు విశేష పూజలు అందుకున్న ఘనపయ్యలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. పట్టణల నుంచి పల్లెల వరకు గల్లి గల్లి లో 11 రోజులపాటు కోట్లాదిమంది భక్తుల పూజలు అందుకొని ఆశీస్సులు అందించి తిరిగి ప్రకృతి ఒడిలో చేరుతున్న గణపయ్య శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టి ఘనంగా వినాయకులకు వీడ్కోలు పలికి గంగమ్మ ఒడికి సాగనంపినారు. వినాయక నిమజ్జన శోభాయాత్ర ఆద్యంతం భక్తజనుల సందడి మధ్య మహిళల కోలాటాలు, డప్పు వాయిద్యాలు, భజనల మధ్య అత్యంత వైభవంగా సాగింది. గణనాథుడి శోభాయాత్రను చూసేందుకు భక్తులు రహదారి పొడవున అధిక సంఖ్యలో బారులుతీరి అడుగడుగున మహాగణపతికి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగామండపాల ఆధ్వర్యంలో యువకులు, మహిళలు, పిల్లలు నృత్యాలు చేస్తూ, డప్పులు వాయిస్తూ, రంగు లు చల్లుకుంటూ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. 'గణపతి బప్పా మోరియా.. జై బోలో గణేశ మహారాజ్ కీ జై.. అంటూ నినదించారు. అనంతరం యంచ గోదావరి నది వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య క్రేన్ల సాయంతో గోదావరి నదిలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, తాహాసిల్దార్ వెంకటరమణ, ఎస్సై తిరుపతి తోపాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

(మొదటి పేజీ తరువాయి)

చేరుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిజాయితీగా పార్టీ కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, నిజాంసాగర్ తహసిల్దార్ బిక్షపతి, మహమ్మద్ నగర్ తహసిల్దార్ సవాయిసింగ్, మహమ్మద్ నగర్ ఇన్చార్జ్ ఎంపీడీవో అనిత, ఆర్ ఐ సాయిలు, నాయకులు శ్రీనివాస్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు లోక్యా నాయక్, ఏఎంసీ డైరెక్టర్ రాజారాం, విట్టల్ రెడ్డి, పండరి, గంగి రమేష్, సంతోష్ రాథోడ్, బొజ్జ అంజయ్య, ప్రవీణ్, అజయ్ రెడ్డి, గాండ్ల రమేష్, అనీస్, గొట్టం నర్సింలు,రాము రాథోడ్, తోటరాజు, జగన్, రమేష్ గౌడ్, చాకలి సాయిలు, ఆగమయ్య, కిరణ్, మోహిన్, సిద్ధార్థ రెడ్డి, శేఖర్,అంజయ్య లతో పాటు రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు,

## నగరంలో ఒకరి దారుణ హత్య.

**సూర్య మోపాల్**

నిజామాబాదు నగరంలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. వన్ టౌన్ ఎస్ఎచ్ వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వేస్టేషన్ పరిధిలోని సిటీ ప్రైడ్ హోటల్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఓ వ్యక్తి హత్యకు గురైనట్లు గుర్తించారు. సుమారు 50 ఏళ్లు ఉన్న ఆ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు తాడుతో ఉరి వేసి హత్య చేసినట్లుగా తెలుస్తుంది. మృతుడు గురించి పోలీసులు విచారణ చేపట్టాగా అతడు రైల్వేస్టేషన్ ఏరియాలో బిక్షాటన చేస్తూ జీవిస్తున్నట్లు తెలిసింది. పోస్ట్ మార్టం నిమిత్తం మృత దేహాన్ని జిల్లా ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో రఘుపతి వివరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య.బీర్కూర్**



ఉత్తమ ఉపాధ్యాయులకు మండల పరిషత్ కార్యాలయంలో పిఆర్టియు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువతో సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి ఏడు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేటువంటి ఉపాధ్యాయులను సన్మానిస్తామని మాజీ ఎంపీపీ రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకన్న, మండల పరిషత్ అధికారి మహబూబ్, సూపరింటెండెంట్ భాను ప్రకాష్, విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు విట్టల్, నాయకులు బసవరాజ్, రషీద్, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా గణపతుల నిమజ్జనం

**- గంగమ్మ ఒడిలోకి గణపయ్యలు**

**సూర్య లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో గ్రామస్తులు, యువజన సంఘాలు,కుల సంఘాలు ఏర్పాటుచేసిన గణనాథులను శనివారం భక్తిశ్రద్ధలతో స్థానిక పెద్ద వాగులో నిమజ్జనం చేశారు.గత పదకొండు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులను మహిళలు బతుకమ్మలాడుతు, యువకులు, గ్రామస్తులు, ఆనందోత్సవాల మధ్య డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ గంగమ్మ ఒడిలోకి చేర వేశారు. ఈవో శ్రవణ్ కుమారులు, కేకే వై రోడ్ నుండి పెదవాగు గుర్రం మడుగు నిమజ్జన ప్రాంతం వరకు లైటింగ్ ఏర్పాటు చేసి నిమజ్జన ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా భూమి చదును చేస్తూ ఏర్పాట్లు చేశారు.తహసిల్దార్ సురేష్, ఎంపిఓ మలహరి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ లు దగ్గరుండి నిమజ్జనం చేయించారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ఎస్సై దీపక్ కుమార్ అక్కడక్కడ పోలీసునిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరిగింది.



# నాణ్యత లేని చెక్ డ్యాం లు మాకొద్దు

**సూర్య మోర్తాడ్**

గత ఐదు సంవత్సరాల కాలంగా నాణ్యత లేని చెక్ డ్యాం ల నిర్మాణం వల్ల పంటలు కోల్పోయి, తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇలాంటి చెక్ డ్యాం లు మాకొద్దు అని మోతే, అక్కులూర్ గ్రామ రైతులు శనివారం బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో రైతులు ముత్యాల సునీల్ కుమార్ ను కలిసి వారు గోడు వెళ్లగక్కారు. ఈ మేరకు రైతులు విన్నవించుకున్న సమస్యలపై స్పందించి ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు సీతక్క దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిగేటట్లు చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం సునీల్ కుమార్



మాట్లాడుతూ చెక్ డ్యాం ల నిర్మాణంలో నాణ్యత లేనందువల్ల నిర్మించిన చెక్ డ్యాం లు ఈ మధ్య కురిసిన వర్షాలకు కొట్టుకుపోయాయని తెలిపారు. దీనివల్ల చెక్ డ్యాం లో నీరు నిలవలేక వృధాగా నీరు వెళ్ళిపోతున్నట్లు రైతులు దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. కొట్టుకుపోయిన చెక్ డ్యాం లను పునర్నిర్మించి రైతులకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తానని రైతులకు హామీ ఇచ్చినట్లు చెప్పారు. చెక్ డ్యాం ల నిర్మాణం చేపట్టినప్పుడు చెక్ డ్యాం లో నీటి నిల్వ ఎంత ఉంచాలనే విషయంపై అధ్యయనం చేయకుండానే నిర్మించారన్నారు. నాణ్యత లోపంతో కూడిన చెక్ డ్యాం లు నిర్మించిన పాపానికి ప్రతి సంవత్సరం చెక్ డ్యాం సమీపంలో ఉన్న పంటలు మునిగిపోతున్నందున రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గతంలో నిర్మించిన చెక్ డ్యాం లు కొట్టుకుపోయినప్పుడల్లా కంటి తుడుపు చర్యగా మరమ్మత్తులు జరిపి చేతులు దులుపుకోవడం వల్లే రైతులు పంటలు నష్టపో వాల్సి వస్తుందని ఫిర్యాదులో రైతులు పేర్కొన్నట్లు సునీల్ కుమార్ స్పష్టం చేశారు. రైతుల ఆవేదన ను అర్థం చేసుకొని శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చినట్లు చెప్పా రు. ఈ కార్యక్రమంలో మోతే, అక్కులూర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులు

**సూర్య మోర్తాడ్**

సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులని లయన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని



మోర్తాడ్ లో శనివారం ఎంపిక చేసిన 5 గురు ఉత్తమ ఉపాధ్యాయులైన సంతోష్ కుమార్ (పి జి హెచ్ ఎం ) సుంకేట్, రాంపెల్లి నరసింహస్వామి, పుప్పాల రాజేందర్, నారాయణ రాజ్, శిరీష (ఎం జి జే బి ఎస్ ) లను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో సమాజంలో నైతిక విలువల కొరత తీవ్రంగా కనిపిస్తుందన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణిస్తుందని, ఇలాంటి మార్పులను సమాజ అభివృద్ధికి అనుగుణంగా మార్చాలంటే పాఠశాల వ్యవస్థలోనే పిల్లలకు నైతిక విలువలను మంచిగా నేర్పాలని ఆయన కోరారు. సమాజసేవలో ఎల్లవేళలా ముందుండే లయన్స్ క్లబ్ దీని విషయంలో అవసరమైతే ఉపాధ్యాయులకు కూడా చేయూతనిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. సెల్ ఫోన్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేలా విద్యార్థుల కు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీని విషయంలో తాము కూడా ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ మామిడాల మనోహర్, కార్యదర్శి కుదురుపాక ప్రవీణ్ చందర్, ప్రోగ్రాం చైర్మన్ నూతికట్టు గిరిధర్, క్లబ్ సభ్యులు ఎలాల భూమారెడ్డి, ముస్కు రమేష్, కస్స లక్ష్మీనర్సయ్య , భోగ లింబాద్రి, పుప్పాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## చతురస్ర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రంలోని చతు రస్ర పాఠశాలలో ఉపాధ్యా య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపా ధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠ శాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి



తోటి పిల్లలకు పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా సిద్ధార్థ వ్యవహరించగా ఉపాధ్యాయు లుగా రాజశ్రీ, ప్రసన్న, గంగోత్రి, సాత్విక, సంధ్య, బాలనేహంత్, శ్రీకృతి, చక్కగా పాఠ్యాంశాలు బోధించడంతో వారిని మేమేంటోలతో సన్మానించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని కరస్పాండెంట్ నంబుల గిరి శాలువాలు, మెమెంటులతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రోజు ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించడం వల్ల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సాధక, బాధకాలు తెలుసుకోవచ్చున్నారు. తద్వారా పాఠ్యాంశాలను మరింత ఇష్టంగా వింటూ అవగతం చేసుకోవచ్చున్నారు. భవిష్యత్తులో ఏ వృత్తిలో రాణించినప్పటికిని పాఠశాలలోని ఇలాంటి మధురమైన ఘట్టాలు జీవితంలో స్థిరంగా ఉండిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుని చేతుల్లోనే

**సూర్య కామారెడ్డి టౌన్**




రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషన్ బిల్డర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు,ఆశయాలతో పంపించడం జరుగుతుందని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజ అభివృద్ధికి బోధపడాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 16 మందికి నేషనల్ బిల్డర్స్ అవార్డును అందజేయడం జరిగింది.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు రోటరీ క్లబ్ కు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్స వెంకటరమణ,ప్రాజెక్టు చైర్మన్ శ్రీశైలం,రొటేరియన్స్ నాగభూషణం, డాక్టర్ గిరెడ్డి రవీందర్ రెడ్డి, సుధాకర్,సంతోష్,ధనుంజయ్, కాశీనాథం లు పాల్గొనడం జరిగింది.

## దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

**- ఆర్య క్షత్రియ సంఘం నాయకులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకం యువతి యువకులకు చదువుతోపాటు సంస్కారం నేర్పి దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తున్నారని ఆర్య క్షత్రియ సంఘం నాయకులు అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ



జన్మదినం సందర్భంగా శుక్రవారం రాత్రి ఆరె క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది జిల్లా కేంద్రంలోని సాందీపని కళాశాలలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో 60 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు యువతి యువకులు సన్మార్గంలో నడిచే విధంగా పనిచేయాలని సూచించారు ఉపాధ్యాయుడు జాతి ఉత్పత్తిలో భాగమైన అన్నారు ఒక ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్ ఇంజనీర్ తో పాటు పలు ఉద్యోగ అవకాశాలు కల్పించేది ఉపాధ్యాయులైన అన్నారు ఆర్య క్షత్రియులు ముందు ఉండాలని అందుకే సమాజంలో ఉపాధ్యాయుని గౌరవించాలని ఉద్దేశంతోనే ఆరె క్షత్రియ సంఘం తరపున మన కులస్తులైన ఉపాధ్యాయులకు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతంగల్ కిషన్ రావు తానాజీ రావు పడిగెల రాజేశ్వరరావు వజీర్ శివాజీ రావు ఆనంద్ రావు ఎంఈఓ ఆనంద్ రావు పదవి విరమణ పొందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆనందరావు ఆరే క్షత్రియ సంఘం అశోక్ నగర్ అధ్యక్షుడు కిషన్ రావు సుధాకర్ రావు సన్మాన గ్రహీతలు మనోహర్ రావు జస్వంత్ రావు సుధాకర్ రావు తో పాటు 60 మంది ఉపాధ్యాయులు ఆర్య క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా అనంత పద్మనాభ స్వామి ఆలయంలో చతుర్దశి వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని అతి ప్రాచీన పుణ్యక్షేత్రం అనంత పద్మనాభ స్వామి ఆలయంలో శనివారం చతుర్దశి వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. జిల్లాలోని ఎక్కడ లేని విధంగా పట్టణంలో ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయానికి జిల్లా నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున ఒత్తులను కాల్చారు. అనంతరం సామూహిక కుంకుమ అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అల్పాహారంతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని గుర్జకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మేదరి జనార్ధన్ గుండె జబ్బు వ్యాధితో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. జనార్ధన్ మృతి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు వివరించగా, తక్షణ సహాయం కింద 5 వేల రూపాయలను పార్టీ నాయకులకు పంపించారు. మాజీ ఎమ్మెల్యే పంపిన నగదును గ్రామ పార్టీ సీనియర్ నాయకుడు కందడి రమేష్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా మండల లోని ప్రజలందరూ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ఆమె సందర్శించి పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యగా అన్ని గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమున్న వారికి మందులు పంపిణీ చేస్తున్నట్లు, వైద్య శిబిరాలు ఈనెల 15వ తేదీ వరకు కొనసాగుతాయని, ఆయా గ్రామా ల ప్రజలు వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ ఎంలు హేమలత, యశోద, మంజుల, మాధవి, శ్యామల, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## గుంతలు పూడ్చిన పంచాయతీ అధికారులు

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలోని విద్యాధర్ కాలనీలో వర్షాల కారణంగా రోడ్డుపై ఏర్పడిన గుంతలను పంచాయతీ అధికారులు పూడ్చివేశారు. పంచాయతీ కార్యదర్శి బలరాం దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి శనివారం మొరం వేయించి గుంతలను పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, ఇమ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖంబాపూర్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య పిట్లం**



పిట్లం మండలం కంబాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు మారుతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య బాల్కొండ**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మన బాల్కొండ మండలంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పాండురంగ ఫంక్షన్ హాల్ లో నందు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉందని కావున ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కూడా అంకితం అంకిత భావంతో పనిచేసి దేశానికి సరైనటువంటి పౌరులను అందించే బాధ్యత గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు, ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ,



ఉపాధ్యాయులు మారుతున్నటువంటి పరిస్థితులకు కనుగుణంగా బోధనలో కూడా శాస్త్ర సాంకేతిక రంగాల రంగాలను క్రోడీకరించుకొని బోధించాలన్నారు ఈ యొక్క సుమారు అన్ని యాజమాన్యాల. ఉపాధ్యాయులకు సుమారు 24 మందికి మండల విద్యాశాఖ పక్షానఘనంగా సన్మానించడం జరిగింది కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రాజేశ్వర్ రెడ్డి, ఇది శ్రీనివా శ్రీనివాస్. మోడల్ స్కూల్ల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, ఎం జె పి ప్రిన్సిపల్ హైమావతి కేజీబీవీ ఎస్ ఓ భవాని, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ చందన కావున విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి ఆర్ టి యు అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, డిటిఎఫ్ అధ్యక్షులు ఓ శ్రీనివాస్, యుటిఎఫ్ అధ్యక్షులు బోయ నరసయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తపస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఎస్టిటి అధ్యక్షులు రాస రవి, ప్రధాన కార్యదర్శి ఎస్ రాజేష్, పాల్గొన్నారు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండలి సభ్యులకు తీవ్ర గాయాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

యువసేన గణపతి మండలి 46 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై ఉన్నటువంటి గణపతి విగ్రహము భక్తులపై పడడంతో మండలి సభ్యులైనటువంటి సిరిపురం నరసింహ(18 )సంవత్సరాలు, మరియు అరక సాయి శ్రీనివాస్ (35), ఇంద్ర నగర్ కాలనీలో గత 36 సంవత్సరాల నుండి విజయవంతంగా గణనాధుని కొలుస్తూ యువసేన గణపతి మండలి 36వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసి నవరాత్రులు ముగించుకొని నిమజ్జనానికి తయారు చేస్తున్నటువంటి సందర్భంలో 18 ఫీట్ల హైట్ ఉన్న గణనాధుని విగ్రహ ప్రతిమ ట్రాక్టర్ పై నుండి గణేష్ మండలి సభ్యుల మీద పడడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు, ఒకరికి రెండు కాళ్లు విరగడం, మరొకరికి ఒక చేయి విరగడం, ఒకరు కామారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, మరొకరు హైదరాబాద్ కు తరలించడం జరిగింది. ఈ సంఘటనలో గాయపడ్డ తోటి సభ్యులకు యువసేన గణేష్ మండలి సభ్యులు..అయినటువంటి ఖర్చులు మేమే భరించుకుంటాము అని తెలియజేయడం జరిగింది.



## గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ముసాదాయ ఓటర్ జాబితా ప్రచురణ

**సూర్య- బిక్కనూర్**

రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా పట్టణానికి చెందిన నూతన ఓటర్ ముసాదా యను శనివారం గ్రామపంచాయతీ కార్యానిర్వహణ అధికారి మహేష్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మూడు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ లిస్ట్ ను ప్రచురించడం జరిగిందని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే 8వ తేదీ లోపు తెలుపాలని ఆయన సూచించారు.




## పులిహోర వితరణ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలోని వినాయక మండపల నిర్వాహకులకు పులిహోర వితరణ చేసినట్లు మొలుగు చంద్రమౌళి గుప్తా తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తనవంతు సహకారంగా కార్యక్రమం చేపట్టినట్లు అయన తెలిపారు. అ విఘ్నేశ్వరుని కృపాకటాక్షం ప్రతి ఒక్కరికి కలగాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఘనంగా స్నేహితుల గాజులు దినోత్సవం

**సూర్య ఇందూర్**

స్నేహితుల గాజులు" అనేది స్త్రీలు తమ స్నేహితులతో కలిసి గాజులను మార్చుకుంటూ, గోరింటాకు పెట్టుకుని, కలిసి భోజనాలు చేసుకుంటూ జరుపుకునే ఒక సాంఘిక సంబరాన్ని సూచిస్తుంది. ఈ సంబరాలు స్నేహబంధాలను పదిలం చేసుకుని, వాటిని ఒక దృఢమైన బంధంగా మార్చుకోవడం ఈ సంబరం ముఖ్య ఉద్దేశ్యం. ఇది స్నేహం ఎప్పుడూ విడిపోని బంధం అని గుర్తు చేస్తుంది. నిజామాబాద్‌లోని బొబ్బిలి వీధి లో గల్లీ గణేష్ మండలి ప్రాంగణంలో ఈ సంబరాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఆటపాటలతో కోలాహలంగా గాజుల సంబరాన్ని చేసుకొని మురిసిపోయారు. మహిళలు కబడ్డీ, ఖో ఖో, దాండియా, డాన్స్ లలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, సాధన, హర్షిత,రంజిత, లత, స్వప్న, స్రవంతి, వెన్నెల, నవనీత, శ్రావ్య, కాజోల్, అక్షర, లావణ్య, అరుణ, కవిత, కమల మరియు గల్లీ వాసులు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాధులు

**సూర్య రెంజల్**

తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఉదయం- సాయంత్రం వేళలో పూజా కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని రెంజల్, దూపల్లి, వీరన్న గుట్ట గ్రామాలలో సర్వజనిక్ మరియు కాలనీలలో ఏర్పాటు చేసినటువంటి గణేష్ నిమజ్జన శోభాయాత్ర లను శోభయామానంగా చేపట్టారు. గంగమ్మ ఒడికి గణనాథులు చేరుకు న్నారు. విగ్రహాలు మండపాలను వదిలి వెళ్ళడంతో తిరిగి మళ్లీ రావయ్య అంటూ గణనాధుని వేడుకున్నారు. డీజే చెప్పుల మధ్య యువతి, యువకు లు, చిన్నారులు, కోలాటలు సాంస్కృతిక ప్రదర్శనలు మధ్య గణనాథుని సాగనంపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు ,యువతీ, యువకులు చిన్నారులు పాల్గొన్నారు.



## అర్హులైన అంగ వైకల్య పిల్లలకు డిసెంబర్లో ఉపకరణాలు అందజేస్తాం..!

**- సహిత విద్య సమన్వయకర్త నాగవేందర్..**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం అలింకో సమగ్ర శిక్ష కామారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్, లింగంపేట్, నిజాంసాగర్ , మహమ్మద్ నగర్ మండలాలలోని వివిధ రకాల 70 మంది దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు అర్హులైన దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులకు డిసెంబర్ నెలలో ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని సహిత విద్య సమన్వయకర్త నాగేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో సెక్టోరిల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య , డాక్టర్ శరత్ , ఐ ఈ అర్ పి వెంకటేశం , అశ్విని , సాయిల్, మిఇస్. కో .అశోక్ దివ్యాంగ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## డీఎస్పీతో అంబేద్కర్ సంఘం నాయకుల సమావేశం

**సూర్య బాన్సువాడ రూరల్.**

బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం, ఇబ్రహీంపేట్ గ్రామ మాల మహానాడు నాయకులు శనివారం బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి తో సమావేశ మయ్యారు. ఇబ్రహీంపేట్ గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చూపు డు వేలును గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టినఘట నపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులుమాట్లాడుతూ,దుండగులనుగుర్తించి,చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్పందించిన డీఎస్పీ విట్టల్ రెడ్డి విచారణలో నిందితులు బయటపడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుని, అవసరమైతే రౌడీ షీట్ కూడా తెరిస్తామని హామీఇచ్చారు .కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం,మాల మహానాడు నాయకులు దుర్కి మైసయ్య, దేశాయిపేట ప్రశాంత్, మన్నె చిన్న సాయిలు, మల్లూరు సాయిలు, గున్న సాయిలు, డాక్టర్ బేగరి సాయిలు, పోతురాజు సాయిలు, చెట్లూరి పెద్ద సాయిలు, బేగరి మొగులయ్య, సిహెచ్ చిన్న సాయిలు, పోతురాజు జలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో పలువురికి సన్మానం

**సూర్యకామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి 12th వార్డు దేవి విహార్ ఫేజ్ -2 లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా దేవివిహార్ ఫేజ్ -2 అధ్యక్షులు మంచాల రాజేష్ యాదవ్ కార్యదర్శి దిలీప్ కుమార్ యాదవ్ కోశాధికారి మహేష్ మరియు కమిటీ సభ్యుల , కాలనీ వాసుల సమక్షంలో సిరికొండ ప్రభాకర్ ను శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా గణేష్ మండపానికి 24 గంటలు సేవలు చేసిన వారిని గణేష్ మండప నిర్వాహకులు గుర్తిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమనికి కాలనీ వాసులు కుటుంబ సభ్యుల తో కలసి గణేష్ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

**సూర్యబాన్సువాడరూరల్**



రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమ యాల్లో ఎన్నో ప్రాణాలు కాపాడు కోగలుగు తామని ఏరియా ఆస్పత్రి సూపరిం టెండెంట్ విజయలక్ష్మి అన్నారు. బాన్సువాడ పట్టణంలో ఏరియా ఆస్పత్రిలో మిలాదున్ నబి(మొహమ్మద్ ప్రవక్త జన్మదిన) సందర్భంగా హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడిన వారికి, గర్భిణులు, ఆపరేషన్ అవసరం ఉన్నవారికి రక్తదానంతో ప్రాణాలు నిలబెట్టవచ్చని తెలిపారు. మౌలానా రిజ్వాన్ మాట్లాడుతూ,హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ రక్తదాన శిబిరంలో హిందూ, ముస్లిం యువకులు పాల్గొని రక్తదానం చేయడం అభినందనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజాజ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా ప్రదర్శన

**సూర్య వేల్పూర్**

ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు త్వరలో జరగబోతున్న దృష్ట్యా ప్రతి గ్రామంలోని ఓటరు జాబితాను ఆయా గ్రామపంచాయతీలో ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. జాబితాలో ఎవరికైనా అభ్యంతరాలు ఆక్షేపణలు ఉన్నచో మండల పరిషత్ కార్యాలయం లో గాని గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని అట్టి ఆక్షేపణాలు తెలియజేయాలని తెలిపారు.



# అక్లూర్ లో అన్నదాత కు అగచాట్లు

## - భారీ వర్షాలకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామంలో మొన్న కురిసిన భారీ వర్షాలకు అన్నదాతలకు తీరనివేదనను మిగిల్చింది. గ్రామంలోని దేయికాల మోట వద్ద చెక్ డ్యాం కట్ట తెగిపోవడంతో పంట నష్టం జరగడమే కాకుండా విద్యుత్ అగచాట్లు కూడా ఎదురవుతున్నాయి. దాదాపుగా 25 ఎకరాల వరకు పొలం నీట మునగడంతో వరుణుడు శాంతించిన పిదప నీటమునిగిన పొలాలు తెలియడంతో కొద్దిమేరా ఆశలను రేకెత్తించాయి .ఇంతలోనే భారీ వర్షాలు కురిసిన దృష్ట పంట పొలాలకు కరెంట్ సరఫరా చేసే 22 విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంట పొలాలు పండించడానికి మోటారు బావులకు కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా కర్రలను ఏర్పాటు చేసుకొని దానికి విద్యుత్ వైర్లను కట్టడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఒకపక్క పంట పొలాలను కాపాడుకోవాలన్న బాధ మరోపక్క విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ లైన్లు ఎప్పుడు తెగిపోయి ప్రమాదాలకు దారితీస్తుందో అని భయభ్రాంతులకు గురవుతు న్నారు. మండలంలోని పంట నష్టాలను ఇంతవరకు పరిశీలించని అధికారులు రైతుల వేదనను అర్థం చేసుకోకపోవడం సిగ్గుచేటుగా మారింది. రైతులకు విద్యుత్తును అందించే స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ శాఖ ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. విద్యుత్ శాఖ వారు ఇప్పటికైనా అక్కడున్న పరిస్థితులను గమనించి విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించి అక్కడ విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. ప్రస్తుతం పంట పొలాలు ఉన్న దృష్ట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడానికి కష్టమైనప్పటికీని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరా కు అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నారు. అన్నదాతలు ప్రాణాలకు తెగించి పంట పొలాలను రక్షించుకోవడానికి కర్రలతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసుకుంటూ ప్రాణాల మీదికి



తెచ్చుకుంటున్నారు. ఈ విషయాన్ని ఈపాటికి విద్యుత్ శాఖకు సమాచారం ఉన్నప్పటికీ ఇంతవరకు పరిశీలనకు రాకపోవడం అదేవిధంగా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయకపోవడం విద్యుత్ శాఖ వారు చేయవలసిన పనిని రైతులే చేసుకోవడం ఇదంతా చూస్తుంటే విద్యుత్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పట్టినట్టుంది. ఒకవేళ రైతులు ప్రాణాలు కోల్పోయినట్లు అయితే దానికి ఎవరు జవాబు దారుతనంగా ఉంటారనేది ప్రశ్నగా మిగిలిపోయింది .జరగాల్సింది జరిగిన తర్వాత వారి కుటుంబాలకు ఎవరు సమాధానం ఇస్తారనేది ప్రశ్నగామిగిలిపోయింది. విద్యుత్ అధికారులు ఇకనైనా స్పందించి ప్రత్యామ్నాయ మార్గాలకు విద్యుత్ శాఖ ద్వారానే ఏర్పాటు చేయాలని రైతులతో ఎలాంటి విద్యుత్ పనులు చేయనీయకుండా గమనించి అధికారులే ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు నిర్మాతలు ఉపాధ్యాయులే....!

## - విశ్రాంత ఉపాధ్యాయులు నునుగొండ ఆంజనేయులు

**సూర్య ఎల్లారెడ్డి**

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు నిర్మాతలు ఉపాధ్యాయులే అని, విశ్రాంత ఉపాధ్యాయులు నునుగొండ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం రాత్రి ఎల్లారెడ్డి పట్టణంలోనీ టీచర్స్ కాలనీ గణేష్ మండపం వద్ద ఉపాధ్యాయ దినోత్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఉపాధ్యాయులు నునుగొండ ఆంజనేయులు మాట్లాడుతూ..ఉపాధ్యాయ దినోత్సవాన్ని కాలని వాసులు గణేష్ మండలి నిర్వాహకులు కలిసి నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తరగతి గదిలో నిర్మించేది విద్యను బోధించే గురువు అని అన్నారు. నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత చాలా పెరిగింది. దాన్ని సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు,




తెలియజేసేలా విద్యాబోధన అందించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు విద్యార్థి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా కృషిచేయాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులను బావి బారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులతో పాటు తల్లి తండ్రులపై ఉందన్నారు. ప్రస్తుతం మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యాబోధన ఉండాలన్నారు. స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న పాత విధానాలే అమలు పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ,విద్యార్థులు చదువుతోపాటు అన్ని అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అన్నారు. అనంతరం కాలనీలో ఉన్న విశ్రాంత ఉపాధ్యాయులు రామకిష్టా గౌడ్, గోయల్, రాచప్ప తో పాటు 35 మంది ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు , గణేశ్ మండలి తరపున శాలువ కప్పి బహుమతి ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ గణేష్ మండలి నిర్వాహకులు నునుగొండ శ్రీనివాస్, విజయ్ కుమార్, కర్ణం అరవింద్ గౌడ్, రాజశేఖర్, సుగుణాకర్, జాక్కనీ శ్రీనివాస్, సురేష్ గౌడ్, చింతల సుధాకర్, ఆంజనేయులు, సైకిల్ సంగయ్య, సాయిలు, వసెందర్, విశ్వనాథం, మహిళలు, కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య- నవీపేట్**

యంచ శివారులోని గోదావరి నది వంతెన వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శనివారం పరిశీలించారు. వంతెన వద్ద రోడ్లకు ఇరువైపులా బారి కేడ్లు, జనరేటర్, విద్యుత్ దీపాలు, తాగునీటి వసతి, వైద్య శిబిరం, క్రేన్లు, గజ ఈతగాళ్ళు, బోటు ఏర్పాట్లతో పాటు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వంతెన వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తాహాసిల్దార్ వెంకటరమణ ను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ. వినాయక నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతపరమైన అన్ని చర్యలు తీసుకున్నామని భక్తులు సహకరించాలని సూచించారు. వినాయక శోభాయాత్రను సురక్షితంగా, శాంతియుతంగాజరుపుకోవాలని తెలిపారు.




# కొనసాగుతున్న వినాయక శోభాయాత్ర

**సూర్య- నవీపేట్**



11 రోజులపాటు ఘనంగా భక్తులతో పూజలు అందుకున్న మండల కేంద్రంలో గల రాంమందిర్ లంబుదరుడి ఊరేగింపు మండల కేంద్రంలో శనివారం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది. భక్తుల సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ నృత్యాల మధ్య భక్తిశ్రద్ధలతో ఊరేగింపును నిర్వహిస్తున్నారు. చివరిసారిగా భక్తులు లంబోదరుడిని సందర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ఎస్సై తిరుపత ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఊరేగింపు అనంతరం యంచ శివారు గల గోదావరి నది వంతెన వద్ద నిమజ్జనం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మైస రాద,తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేటలో ఘనంగా గణపతుల నిమజ్జనం

## -గంగమ్మ ఒడిలోకి గణపయ్యలు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో గ్రామస్తులు, యువజన సంఘాలు, కుల సంఘాలు ఏర్పాటుచేసిన గణనాధులను శనివారం భక్తిశ్రద ధలతో స్థానిక పెద్ద వాగులో నిమజ్జనం చేశారు.గత పదకొండు రోజులుగా పూజలు అందుకున్న



గణనాథులను మహిళలు బతుకమ్మలాడుతు,యువకులు,గ్రామస్తులు, ఆనందోత్సవాల మధ్య డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ గంగమ్మ ఒడిలోకి చేర వేశారు. ఎంపీఓ మలహరి,ఈవో శ్రవణ్ కుమారులు, కేకే వై రోడ్ నుండి పెదవాగు గుర్రం మడుగు నిమజ్జన ప్రాంతం వరకు లైటింగ్ ఏర్పాటు చేసి నిమజ్జన ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేశారు.ఎలాంటి గొడవలకు తావివ్వకుండాఎస్సై దీపక్ కుమార్ అక్కడక్కడ పోలీసునిఘా ఏర్పాటు చేసి దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరిగింది.

# జిట్టా బాలకృష్ణ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట చౌరస్తా వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద శనివారం తెలంగాణ ఉద్యమ కారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా TUF ఉద్యమకారుల



ఆధ్వర్యంలో ఘనంగానివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ప్రత్యేక తెలంగాణా ఉద్యమ సమయంలో బాలకృష్ణ రెడ్డి పోరాటపటిమనుస్మరించుకున్నారు.రాష్ట్రంలోని జిల్లా,మండల స్థాయిలలో యువజన సంఘాలను ఐక్యం చేస్తూ,బలోపేతం చేస్తూ ఆయన జిట్టా ఫౌండేషన్‌ను స్థాపించి అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించా రన్నారు.నాటి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా కీలక పాత్ర పోషించారని ఎర్కొన్నారు.కార్యక్రమంలో TUF ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్, మండల అధ్యక్షులు గంజివర్ చందు, కార్యదర్శి భాస్కర్, జిల్లా మీడియా కన్వీనరె దండు విజయ్,ఎర్రవట్టి సాయిబాబా, మహేష్, బోడచందర్,శ్యామ్,రాజు,దత్తు,యోగి,నాగభూషణం పాల్గొన్నారు.

# ఆస్కార్ యూత్ సభ్యుల చేయూత

**సూర్య మాక్లూర్**

మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన పరసోల సత్తెమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆమెది నిరుపేద కుటుంబం కావడంతో ఆస్కార్



యూత్ సభ్యులు చెలించి మానవత్వన్ని చాటుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు 12 వేలు,నిత్యవసర వస్తువులు అందించారు.ఈ కార్యక్రమంలో రాజు,రాజేందర్,సుమన్,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జోనోత్సవాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. గ్రామంలోని యువకులు మహిళలు నృత్య ప్రదర్శన చేస్తూ వారి వారి గణనాథులను ఘనంగా వీడ్కోలు పలుకుతూ నిమజ్జనాన్ని ముగించారు .ఇట్టి కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిమజ్జనానికి ముస్తాబయిన గణేశులు..!

## - గణేశుల శోభాయాత్రకు భారీ బందో వస్తు నిర్వహిస్తున్న పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గణేష్ నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు శనివారం రాత్రి తో గణేష్ లను అలంకరించి శోభాయాత్ర నిర్వహించడానికి ముస్తాబు చేస్తున్నారు, ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆయా వాడలలో ని పెద్ద మజీద్, బిందర్, సాతల్లి బేస్, కళ్యాణి బేస్, మార్కండేయ మందిర్, శివాజీ చౌక్, గాంధీ చౌక్, ముత్యాల పోచమ్మ ఆలయం , గాంధీనగర్ , లొద్ద గల్లి, టీచర్స్ కాలనీ, అంబేద్కర్ చౌక్ , స్థానిక వైశ్య భవన్ , జై ముదిరాజ్, స్థానిక హనుమాన్ టెంపుల్ కలాల్ గల్లి, ఎర్రమన్ను కుచ్చ , తదితర వాడలలో నుండి వివిధ రకాలైన భంగిమల్లో ఉన్న గణేశులను ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు, బ్యాండ్ మేళాలతో, వివిధ





రకాలైన డప్పు వాయిద్యాలతో,మ కోలల బృందాలతో, భజన బృందాలు,తో తదితర గణేష్ మండలిలవారు సిద్ధం చేసుకుంటున్నారు శనివారం సాయంత్రం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి ఆయా గణేష్ల వద్ద, అనంతరం గణేష్ శోభాయాత్రకు ఆయా వాహనాలను ముస్తాబు చేయడానికి యువకులు సిద్ధం చేస్తున్నారు శనివారం రాత్రి గణేష్ శోభాయాత్ర జరుగు తుందని గణేష్ నిమజ్జన కార్యక్రమానికి చుట్టుపక్కల పల్లెల నుంచి జనాలు కదిలి రావడం పట్టణ కేంద్రానికి మరింత శోభని స్తున్నారు ఆయా మండపాల వద్ద సందడే సందడి నెలకొంది భారీ గణపతులను ఎలా తీసుకెళ్తారోనని చుట్టుపక్కల గ్రామాల నుండి జనాలు చూడడానికి వస్తున్నారు ఆయా గణపతి మండపాల వద్ద లడ్డు వేలం పాటలు జరుగు తున్నాయి వైశ్య భవన్ లోని గణపతిని గుర్రాల బండిలో లైటింగ్ తో అలంకరించి స్థానిక పెద్ద మసీదు వద్ద మహిళలు యువతులు కాషాయ వస్త్రాలు ధరించి తలపై తలపాగా పెట్టి కోలలు వేస్తూ పాటలు పాడడం అందరినీ ఆకట్టుకోవడం జరుగుతున్నాయి గణేష్ నవరాత్రుల శోభాయాత్ర కు డి.ఎస్.పి సుంకర శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ దొరవారి రాజారెడ్డి పర్యవేక్షణలో, సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ గట్టి పోలీసు బందో వస్తూ నిర్వహిస్తున్నారు..

## తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి చేయూత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పాలకాని కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అండగా నిలిచారు.కనకయ్య దశదినకర్మలో పాల్గొని ఘనంగా నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబానికి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో 6500 రూపాయల ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనకయ్య తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కష్టపడ్డాని, తన జీవితాన్ని త్యాగం చేసి ఉద్యమంలో ముందుండి పోరాడారని కొనియాడారు. పేద కుటుంబానికి చెందిన కనకయ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావాలని ఈ ప్రాంతంలో పోరాటం చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ఉద్యమకారులకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తో మాట్లాడి కనకయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆదుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు"ఉపాధ్యాయులే" "మార్గదర్శకులు"

### - "సరస్వతి" పాఠశాల కరస్పాండెంట్ "ఉప్పుల శ్రీనివాస్"

**సూర్య రామడుగు**



విద్యార్థులకు ఉపాధ్యాయులే తొలి మార్గదర్శకులని సరస్వ తి పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్ లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మేధావి రాధా కృష్ణన్ అని అన్నారు. రాధాకృష్ణన్ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యా ర్థులు తమ గురువులను శాలువా, మెమొంటోతో సత్కరించారు.ఈ కార్యక్ర మంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి గెంటేసిన తల్లికి తిరిగి ఆశ్రయం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన ఆనెగాళ్ల కిష్ట మ్మ (75) అనే వృద్ధురాలిని ఆమె కొడుకు తిరుపతి, కోడలు పద్మలు 15 రోజుల కింద ఇంటి నుంచి గెంటివేయగా భిక్షాటనతో జీవి స్తున్నానని జిల్లా సంక్షేమ అధికారికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సఖీ కేంద్రంలో ఆశ్రయం కల్పించగా శనివారం ఆర్డీవో మధుసూదన్ ఆదేశాల మేరకు ఆమె కొడుకు,కోడలుకు ఏ.ఓ.వరం దన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ లు కౌన్సిలి ంగ్ ఇచ్చారు.కౌన్సిలింగ్ లో ఆ తల్లి తన పేరు మీద ఉన్న ఇళ్ళును ఆమె కోడలు మాయ మాటలు చెప్పి తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని నన్ను పోషించక ఇంటి నుంచి గెంటివేయగా బిక్షాటనతో జగిత్యాల పట్టణ రామా లయం ప్రాంతంలో జీవిస్తున్నట్లు రోదిస్తూ చెప్పింది. ఆ కొడుకు,కోడలు కు వయోవృద్ధులను నిరాదరిస్తే 6 నెలల జైలు శిక్షతో పాటు జరిమాన విది స్తారని,జిల్లా కలెక్టర్ కోడలు పేరిట మార్పిడి చేయించుకున్న ఇల్లును తిరిగి అత్త పేరిట పట్టా జారీ చేస్తారని ఏ ఓ.వరందన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సెలింగ్ తో స్పందించగా తిరిగి వారు ఆ తల్లిని ఆమె ఇంటిలోకి చేర్చి,కొడుకుకోడలుకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్యలు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలి

### - ముస్తఫా నగర్ లో నిరసన తెలుపుతున్న ఉపాధి కూలీలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలని ఉపాధి హామీ కూలీలు శనివారం నిరసన చేపట్టా రు. నాలుగు నెలల నుంచికూలి పని చేసిన డబ్బులు రాకపోవడంతో మేము ఎలా బతికెదంటూ ఆవేదనకు గురయ్యారు. ఒక్కొక్కరికి దాదాపు రూ. 15వేల వరకు రావాల్సి ఉందని వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు బండ రమేష్, శివంది మల్లయ్య శివంది స్వామి రాపల్లి మల్లవ్వ శేరిపల్లి ఎల్లవ్వ శివంది పద్మ శేరిపల్లి బాలరాజువ్వ శివంది రాజవ్వ శివంగి స్వామి శేరిపల్లి కవిత తదితర కూలీలు ఉన్నారు.

## మూసాయిదా ఓటర్ జాబితా ప్రదర్శించిన ఎంపిడివో

**సూర్య గంగాధర**

గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీ దమ్మని రాము ఆధ్వర్యంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శిం చినట్లు తెలిపారు. ఎంపిడివో మండల కార్యాలయంలో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గౌరీ రమేష్ సూపరింటెండెంట్ జీవన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి జూనియర్ అసిస్టెంట్ కిరణ్ టైపిస్ట్ సంతోష్ పంచాయతీ కార్యదర్శులు శ్రవణ్ కుమార్ సాయిలు జిల్లెల్ల లచ్చయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు తీర్చడం కోసమే...మెగా లోక్ అదాలత్

**సూర్య కామారెడ్డి టౌన్**



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో ఈనెల 13/9/25 రోజున డా. సూర సుమలత గారు, ఇన్‌చార్జి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికా రం, కామారెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ డా. Ch VRR వరప్రసాద్ గారి ఆదేశాల మేరకు, కేసుల పరిష్కారం కోసం, జిల్లా బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో, రూ.50,000/- లోపు, రూ.1,00,000/- లోపు ఉన్న డిఫాల్టు ఖాతాలను లోకఅదాలత్‌లో పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంతేకాక, వీధి వ్యాపారులకు అందజేయబడిన ప్రధాన మంత్రి స్వనిధి రుణాలు సకాలంలో పరిష్కరించకపోతే వారి సిబిల్ స్కోర్ పై ప్రతికూల ప్రభావం పడుతుందని, కాబట్టి వాటి విషయంలో కూడా లోకఅదాలత్ ద్వారా సానుకూల పరిష్కారం కావాలని బ్యాంకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ శ్రీ ఎం. నరేష్ గారు, ఆర్‌బీఓ కామారెడ్డి ప్రాంతీయ మేనేజర్ శ్రీ ఏ. ప్రవీణ్ కుమార్ గారు, మరియు ఇతర బ్యాంకు మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డా. సూరా సుమలత గారు, రాబోయే జాతీయ లోకఅదాలత్ (13.09.2025) ను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకొని లాభపడాలని విజ్ఞప్తి చేశారు.

## పంట పొలాల్లో పెట్టిన ఇసుక మేటల ఫీల్డ్ మెజర్మెంట్

**సూర్య,లింగంపేట్**



పంట పొలాల్లో పెట్టిన ఇసుక మేటల ఫీల్డ్ మెజర్మెంట్ తీయడం జరుగుతుందని ఎంపీడీవో నరేష్ తెలిపారు.శనివారం లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండాను సందర్శించి మొన్న కురిసిన భారీ వర్షాల కారణంగా పంట చేనులో ఇసుక మేటలు,మొరం వచ్చి చేరిందన్నారు.జిల్లా కలెక్టర్,ఆదేశాను సారం పంట చేనులో ఏర్పడినటువంటి ఇసుక మేటలను ఫీల్డ్ మెజర్మెంట్ తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,ఏపీఓ నరేందర్,ఈసీ ముస్తాల పెద్ది రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు అమరేందర్ రెడ్డి,గణేష్, ప్రసాద్,వినోద్,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు సాయన్న రైతులు ఉన్నారు.

## గణపతుల నిమజ్జనం కోసం ఏర్పాట్లు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో శనివారం గణపతుల నిమజ్జనం కోసం తహసిల్దార్ సురేష్ ఏర్పాట్లు పరిశీలించారు.మొన్న కురిసిన వర్షాల వల్ల మండల కేంద్రంలోని పెద్దవాగు గుర్రం మడుగు ప్రాంతంలో రోడ్డు సక్రమంగా లేకపోవడం వలన చదును చేయించి,గణపతుల నిమజ్జన కోసం ఏర్పాట్లు చేసిన పంచాయతీ సిబ్బంది పనితీరును ఆయన పర్యవేక్షించారు.వీరి వెంట ఎంపీఓ మలహరి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, ఈవో శ్రావణ్ కుమార్,రెవెన్యూ,పంచాయతీ సిబ్బంది,ఉన్నారు.

## గణేష్ కమిటీ అధ్యక్షునిగా నోముల కిరణ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి యాదవ్ నగర్ చిన్ని బాలల భక్త బృందం గణేష్ కమిటీ అధ్యక్షునిగా నోముల కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ ఎన్నికల్లోఅధ్యక్షులుగా నోముల కిరణ్, ఉపాధ్యక్షులుగా జాల్ల రాజకుమార్ ,ప్రధాన కార్యదర్శిగా గౌడుగు పెద్ద రాజ్ కుమార్, సహాయ కార్యదర్శిగా కొమ్ము రమేష్, కోశాధికారిగా పెంట మల్లేష్, సభ్యులుగా పైడిపల్లి సతీష్, పసుపునూటి నరేష్, మేడి సురేష్ ,కొమ్ము రవి, గౌడుగు పెద్ద సదయ్య, ధర్ముల సంపత్ లు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.